# గ్రామాల్లో లాక్‌డౌన్ పకడ్బందీగా అమలు

## ఎమ్మెల్యే రాపాక

**రాజోలు, ప్రభన్యూస్ :** రాజోలు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోను లాక్ డౌన్ పకడ్బందీగా అమలు చేశారని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. కడలిలో గ్లోబల్ వాటర్ కన్సార్టియం ఆధ్వర్యంలో కడలి, పొన్నమండ గ్రామ వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, పోలీస్ ,పారిశుద్ధ్య, కార్మికులు, హెల్త్ ఉద్యోగులకు సానిటైజర్లు, మాస్క్ లు ,భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాపాక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలోవాలంటీర్లు , సచివాలయ ,హెల్త్,సిబ్బంది కరోనా పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు లాక్ డౌన్ పకడ్బందీగా అమలు చేసేందుకు కృషి చేశారని ప్రశంసించారు. అనంతరం మిరాకిల్ చర్చ్ వ్యవస్థాపకులు వై.శ్రావణ్ కుమార్ సంధ్య దంపతులు ముఖ్యమంత్రి సహాయనిధికి పదివేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు




నిమ్మకాయల సూర్యనారాయణ, గెడ్డం కిరణ్ నాయకులు కంచర్ల శేఖర్, తోటే సుధాకర్,విప్పర్తి మహేష్, వడ్డీ సత్యం, గుబ్బల మనోహర్,గెడ్డం బుల్లబ్బాయి,ఇలపకుర్తి బాబి ,జాషువా తదితరులు పాల్గొన్నారు.